# మహాలక్ష్మి పథకం రూ. 2500 ఇస్తామన్నారు, దాని ఊసే లేదు

**పంటకు బోనస్ రూ. 500 సంగతి ఏమిటి?**

**డిగ్రీ చదివే ప్రతి మహిళ కు స్కూటీ ఏమైంది?**

**ఉపాధి హామీ కూలీలతో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**బిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ని గెలిపించండి**





**సారంగాపూర్ ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** సారంగాపూర్ మండలం లక్ష్మిదేవిపల్లి గ్రామ ఉపాధి హామీ కూలీలతో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కలిసి కాసేపు ముచ్చటించారు. కారు గుర్తు కు ఓటు వేసి బి ఆర్ యస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ని గెలిపించాలని ఈసందర్భంగా ఎమ్మెల్యే వారిని కోరినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కేసిఆర్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు కళ్యాణ లక్ష్మి పథకం అమలు. దిశంబర్ 9 నుండి పెళ్లి అయిన మహిళలు అందరికీ శుభమస్తు పథకం, తులం బంగారం అమలు చేయాలి. ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం. డిగ్రీ చదివే ప్రతి మహిళ కు స్కూటీ ఇస్తామని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ బృతీ ఇస్తాం అన్నారని వాటి అమలు పై స్పందించాలి. రాష్ట్రం లో రైతు బంధు పథకం ఇంకా అమలు కావడం లేదు. ఉపాధి హామీ పథకం కింద కూలీలకు 350 ఇస్తామని మ్యని ఫేస్టో లో హామీ ఇచ్చారు. కౌలు రైతులకు రైతు బందు ఇస్తామని అన్నారు ఏమైంది? వాటి విధి విధానాలు ఏవి. సబ్సిడీ సిలిండర్ పై సబ్సిడీ ఎప్పుడు వస్తది మహిళలకు తెలియని పరిస్తితి. మహా లక్ష్మి పథకం లో 2500 ఇస్తామని అన్నారు దాని ఊసే లేదు. పంటకు బోనస్ రూ. 500 సంగతి సరే సరి. ఉపాధి హామి కూలీలకు కూలీ పెంచే వరకు వారికి అండగా ఉండి వారి పక్షాన బి అర్ ఎస్ పోరాడుతుంది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉపాధి హామీ కూలీలు కూలీ పెంచే వారి పక్షాన పోరాడతాం. కాంగ్రెస్,బిజెపి ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే బి ఆర్ యస్ పార్టీ కి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సురేందర్, ఎంపీటీసీ ఫోరం సుధాకర్ రావు,గ్రామ శాఖ అధ్యక్షులు మరికంటి మల్లేశం,మాజీ సర్పంచులు కంచర్ల చిన్న రాజం, భూక్య సంతోష్,నాయకులు సాంబారు గంగాధర్, మ్యాకల శేఖర్, బూదగడ్డ రమేష్, ఉపేందర్, భీమనర్సు, అంజన్న, నరేష్, కుంటాల చిన్న రాజం, గంగాధరి శేఖర్, కుంటాల లక్ష్మీరాజం నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి సమ్మేళనంలో పాల్గొన్న డా. బోగ శ్రావణి



**జగిత్యాల ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం మహిళా శక్తి సమ్మేళనంలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ , నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల్ నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి పాల్గొన్నరు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా శక్తి వందన్ ఇంచార్జ్ గోపిడి స్రవంతి రెడ్డి, నిజామాబాద్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రవళిక,జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు సురుతాని భాగ్యలక్ష్మి, జగిత్యాల్ పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దురిశెట్టి మమత,మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబార్ కళావతి, రాయికల్ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు సుజాత, పుష్పా రెడ్డి, మల్లీశ్వరి, రమ్య, భానుప్రియ, మధురిమ, కవిత, సోమలక్ష్మి, లావణ్య, మంజుల మరియు మహిళా మోర్చా నాయకురాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్య స్థాపనకోసం అలుపెరుగని పోరాటం

**బి.ఎస్.పి. కరీంనగర్ లోకసభ అభ్యర్థి మారేపల్లి మొగిలయ్య**





**జమ్మికుంట ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** అతను ఒక రిటైర్డ్ ప్రభుత్వఉద్యోగి, నెలకు వచ్చే పెన్షన్తో హాయిగా కాలక్షేపం చేస్తూ రెస్టు తీసుకునే సమయం, అయినప్పటికీ సమాజంలో ఏదో మార్పు తీసుకురావాలి మన వంతుగా ప్రజలను చైతన్య పరచాలి అనే ఉద్దేశంతో బహుజన సమాజ్ పార్టీలో చేరి నిరంతరం బహుజనుల చైతన్యం కోసం శ్రమిస్తు, బెహంజి మాయావతి, కాన్షిరాం గార్ల అడుగుజాడల్లో నడుస్తూ వెనకబడిన ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్న మారేపల్లి మొగిలయ్య స్వగ్రామం మడిపల్లి జమ్మికుంట మండలం, ప్రస్తుతం కరీంనగర్ లోక్ సభ స్థానానికి బిఎస్పీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. తాను ప్రజలను కోరేది ప్రస్తుతం నడుస్తున్న మతతత్వ పార్టీ బిజెపి దేశంలో అధికారంలోకి వచ్చినట్లయితే రాజ్యాంగాన్ని రద్దు చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల హక్కులను కాలరాసి మనువాద ప్రభుత్వమ్ ఏర్పాటు చేసి దేశాన్ని నాశనం చేసే దిశగా అడుగులు పడుతాయని, ప్రజలు మేధావులు గమనించి బహుజన సమాజ్ పార్టీకి ఓటు వేసి బహుజన రాజ్య స్థాపనకు కృషి చేయాలని ప్రజలను వేడుకున్నారు. రాజ్యాంగం ప్రమాదంలో పడే అవకాశం ఉన్నందున, రాజ్యాంగ రక్షణ బీఎస్పీ తోటే సాధ్యమని ప్రజలు గమనించాలని వేడుకున్నారు. రానున్న ఎన్నికల్లో కరీంనగర్ లోక్సభ స్థానంలో బీఎస్పీ విజయకేతనం ఎగరవేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



56 వ డివిజన్ ఆర్.టి.సి. కాలని కంకటి మనోహరరావు పరమపదించారు. వారి మరణం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ వారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన 56 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంకా హరిబాబు, సీనియర్ నాయకులు భూక్యా విజయ్

# కబ్జాదారులపై చర్యల కోసం ముఖ్యమంత్రి కి ఫిర్యాదు

**జమ్మికుంట మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మెటి సమ్మిరెడ్డి**



**జమ్మికుంట ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములను, దళిత భూములను కబ్జా చేసి అక్రమ లేఅవుట్స్ చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై మరియు వీరికి సహకరిస్తున్న అధికారులపై ప్రజాప్రతినిధులపై, సమగ్ర విచారణ జరపాలని కోరుతూ గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ఉన్నతాధికారులకు శుక్రవారం ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి. ఈ సందర్బంగా మాట్లాడుతూ..... గత ప్రభుత్వం హయాంలో విపరీతంగా కబ్జా కారులు రెచ్చిపోయారని తిరిగి వాటిని కక్కించి, వారిని అరెస్ట్ చేసే వరకు వదిలే ప్రసక్తి లేదని తెలిపారు.

# ఆర్టీసీ బస్సులో తనిఖీలు చేసిన ఎస్సై హరిత




**వేలేర్ ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** వేలేరు మండలం శాల పల్లి గ్రామంలోనీ శివారులో లోక్ సభ ఎన్నికల్లో భాగంగా ఆర్టీసీ బస్సులు తనిఖీ చేస్తుండగా సన్నాయిల స్వరూప రాణి వద్ద నుండి రూ. 69,800 రూపాయలు సీజ్ చేయడం జరిగింది. ఎలక్షన్ చెకింగ్ లో భాగంగా తదుపరి చర్య కోసం డిస్ట్రిక్ట్ గ్రీవన్స్ కమిటీ జనగాన్ కి పంపడం జరిగిందని వేలూరు ఎస్సై హరిత తెలిపారు.

# గురుకుల సీట్లు సాధించిన 11 మంది విజ్ డమ్ విద్యార్థులు

**కొడిమ్యాల ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్ డమ్ విద్యా భారతి విద్యాసంస్థలలో నాలుగవ తరగతి చదువుతున్న 11 మంది విద్యార్థిని విద్యార్థులకు ఇటీవల జరిగిన గురుకుల ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనపరచి గురుకుల పాఠశాలలో సీట్లు సాధించారు. గురుకుల పాఠశాలలో సీట్లు సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.




**ఉదయం పూట ఓటు హక్కు వినియోగించుకునే విధంగా**

# విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నం

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**




**జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** సెక్టోరల్ అధికారులు ఎన్నికల విధులపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల గైడ్ లైన్స్ చదవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శుక్రవారం రోజున ఐ డి ఓ సి సమావేశ మందిరంలో ఎన్నికల సెక్టోరల్ అధికారులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ సెక్టోరల్ అధికారికి ఎన్నికలకు సంబంధించిన విధులు తెలిసి ఉండాలని, గైడ్ లైన్స్ చదవాలని అన్నారు. తన పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలు పరిశీలించి, లేని సదుపాయాలను ఏర్పాటు చేయవలసి ఉంటుందని తెలిపారు. త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, సి.సి.కెమెరాలు వంటి వాటిని పరిశీలించాలని అన్నారు. వేసవి కాలం దృష్ట్యా ఓటర్లు ఉదయం పూట, సాయంత్రం పూట వచ్చే ఆస్కారం ఉంటుందని, ఒకేసారి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఏర్పాట్లు పరిశీలించు కోవాలని తెలిపారు. ఉదయంపూట ఓటు హక్కు వినియోగించుకునే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నా మని తెలిపారు. పోలైన ఓట్ల వివరాలు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంపవలసి ఉంటుందని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ, సెక్టో రల్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించు కోవాలనీ, సరిగా అన్ని సౌకర్యాలు ఉన్నట్లు ధృవీకరణ పత్రం ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. అంతకుముందు మాస్టర్ ట్రైనర్ పడాల తిరుపతి శిక్షణ కార్యక్రమంలో పలు అంశాలపై వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. రాంబాబు, జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి ఆర్డీఓ లు మధుసూదన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్

**వేలేర్ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** వేలేరు మండల సోడాష్ పల్లి గ్రామంలో శుక్రవారం గొల్లకృష్ణం పల్లె గ్రామ మాజీ సర్పంచ్ సంద్యాల పరమేశ్వారి మొగిలి పుత్రిక వివాహానికి మరియు కోయడ కనకయ్య కుమారుడు కొయ్యడ రాజ్ కుమార్ వివాహ రేషప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వేలేరు మండల మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రమేష్, రాంచందర్, మరియు జుర్రు సంపత్, సుదర్శన్, హెచ్.ఎం. రాజన్న, చంద్రశేఖర్ రెడ్డి, బైరి శ్రీనివాస్, చారి తదితరులు.





జగిత్యాల 36 వ వార్డులో నిజామాబాద్ కాంగ్రెస్ ఎం.పి. అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు కోసం మండే ఎండలలో "చేతి గుర్తుకు ఓటేయండి, జీవనన్నను గెలిపించండి" అని ఇంటింటి ప్రచారం చేస్తున్న మున్సిపల్ చేర్ పర్సన్ జ్యోతి భర్త అడువాల లక్ష్మణ్, మాజి కౌన్సిలర్ ఎలిగేటి నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు కొక్కుల గంగాధర్, గట్ల ప్రతాప్, మానపురి మహేశ్, ఆడెపు రాజేశ్ తదితరులు.



# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రాజేందర్ రావు గెలుపు కొరకు డోర్ పోస్టర్ లచే ప్రచారం



**ఎల్కతుర్తి ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** కరీంనగర్ లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు విజయం కొరకు డోర్ పోస్టర్ లను కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ ప్రారంభించారు. కొత్తపల్లి మండలం చింతకుంట రాజీవ్ గృహకల్ప సైట్ వన్ కాలనీలో డోర్ లకు అంటిస్తూ విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. రాజేందర్ రావు విజయమే లక్ష్యంగా శ్రీనివాస్ డోర్ టూ డోర్ పోస్టర్ ల ప్రచారం చేస్తూ ముందుకు సాగుతున్నారు. కరీంనగర్ నియోజక వర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషిచేసిన మాజీ ఎంఎల్ఏ దివంగత వెలిచాల జగపతిరావు తనయుడు వెలిచాల రాజేందర్ రావు తండ్రి బాటలో పయనిస్తూ కరీంనగర్ ను అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు ముందుకు వచ్చిన ఆయనను అధిక మేజార్టీ గెలిపించేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని ఈ సందర్బంగా ఎర్ర శ్రీనివాస్ కోరారు.



కరీంనగర్ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావు ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఖరారు చేయగా, ఈ మేరకు జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రోహిత్ చౌదరి ల సమక్షంలో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి రాజేందర్ రావు కి కాంగ్రెస్ పార్టీ బి ఫామ్ ను అందజేశారు.

